క్లుప్తంగా

తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

నాగర్‌కర్నూల్(బిజినేపల్లి): మాదాసి కురువలు రాజకీయంగా ఎదుగుతుంటే కొందరు దురుద్దేశంతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మాదాసి కురువ, మాదారి కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మె సత్తయ్య ఆరోపించారు. శుక్రవారం బిజినేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలానికి చెందిన బంగారి పర్వతాలుపై కొందరు సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేయడం సరికాదన్నారు. మాదాసి కురువ నాయకులు కురువ శ్రీనివాస్, వేణుగోపాల్, కత్తి ఆంజనేయులు, చిన్న భాస్కర్, లింగమూర్తి, చిక్కంద్ర రాములు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

కల్వకుర్తి టౌన్: మున్సిపాలిటీలోని 14వ వార్డులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ సత్యం శుక్రవారం పరిశీలించారు. పనులను త్వరితగతిన, పూర్తి నాణ్యతతో చేపట్టాలని అధికారులకు సూచించారు. చైర్మన్ వెంట కాలనీవాసులు ఉన్నారు.

క్షేత్రస్థాయిలో మొక్కజొన్న పంట పరిశీలన

నాగర్‌కర్నూల్(బిజినేపల్లి): పాలెం వ్యవసాయ కళాశాల దత్తత గ్రామం గంగారంలో శుక్రవారం మొక్కజొన్నలో నూతన రకాలపై క్షేత్రస్థాయి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగారంలో రైతు బంగారయ్య సాగు చేసిన డీహెచ్‌ఎం–117 అనే రకం పంటను పరిశీలించారు. కార్యక్రమంలో కళాశాలం బృందం సభ్యులు బానుశ్రీ, ఏఈఓ ఫరీద్, రైతులు పాల్గొన్నారు.

డ్రాయింగ్ పోటీల్లో ప్రతిభ

కొల్లాపూర్: జిల్లా స్థాయిలో కౌమర దశ విద్య అంశంపై నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో గాంధీ హైస్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థి రాకీఫ్ రెండో బహుమతి సాధించాడు. శుక్రవారం అచ్చంపేటలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కౌమరదశ విద్యపై ఉపాధ్యాయులకు శిక్షణ, ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోస్టర్‌మేళా డ్రాయింగ్ పోటీలు ఏర్పాటు చేశారు. హెచ్ఐవీ వ్యాప్తి, నిరోధించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి రాకీఫ్ డ్రాయింగ్ పోస్టర్ రూపొందించి రెండో స్థానంలో నిలిచారు. జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్పోద్దీన్, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్‌రావులు బహుమతి అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అర్జున్‌గౌడ్, డ్రాయింగ్ టీచర్ సుధాకర్‌సింగ్ ఉన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

కల్వకుర్తిరూరల్: మండలంలోని మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం వీరభద్ర కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 250 మంది విద్యార్థులకు పరీక్షలు చేశారు. అనంతరం డాక్టర్ వీరభద్ర మాట్లాడుతూ కళ్లు ఆరోగ్యంగా ఉండేందుకు తాజా ఆకుకూరలు, విటమిన్ ఏ అధికంగా ఉన్న ఆహారం తీసుకోవాలన్నారు. ఫోన్‌లు, ల్యాప్‌ట్యాప్‌లు, కంప్యూటర్లు అధికంగా వినియోగించవద్దన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

ఉప్పునుంతల: మండలానికి ఇటీవల నూతనంగా వచ్చిన తహసీల్దార్ ప్రమీలను శుక్రవారం ఆయా పార్టీల నాయకులు సన్మానించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాత్లావత్ కృష్ణ, నాయకులు గంగుల నర్సింహ్మారెడ్డి తహసీల్దార్‌కు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్‌రావు, మాజీ సర్పంచులు బాలు నాయక్, శివ, మల్లేష్, లింగమయ్య తదితరులు తహసీల్దార్‌ను సన్మానించారు. కాంగ్రెస్ నాయకులు తిప్పర్తి నర్సింహ్మారెడ్డి, సూరం ప్రశాంత్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, లింగమయ్య ఉన్నారు.

విద్యార్థి ఎంపిక

నాగర్‌కర్నూల్(బిజినేపల్లి): కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రేరణ కార్యక్రమానికి మండలంలోని ఆల్ సెయింట్స్ మాడల్ స్కూల్‌కు చెందిన జ్ఞానేశ్వర్‌రెడ్డి అనే విద్యార్థి ఎంపిక అయినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ జోసెఫ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

బాధ్యతల స్వీకరణ

అమ్రాబాద్: పదర మండల అదనపు విద్యాధికారిగా పదర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీహెచ్‌ఎం బుచ్చిబాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

ప్రిన్సిపాల్‌గా రవి

బల్మూర్: మండలంలోని ఉమామహేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పరంగి రవి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అధ్యాపకులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

చైర్మన్‌కు సన్మానం

కల్వకుర్తి: ఉమ్మడి జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డిని శుక్రవారం మహబూబ్‌నగర్‌లోని కేంద్ర కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయతి విజయ్‌కుమార్‌రెడ్డి సన్మానించారు.



ఈగలపెంటలో భూగర్భ విద్యుత్ కేంద్రం సీఈ రామసుబ్బారెడ్డి, ఇంజినీర్లు, ఉద్యోగులు



అచ్చంపేటలో..

కొండా లక్ష్మణ్‌కు నివాళి

సాక్షి, నెట్‌వర్క్: తెలంగాణ పోరాటయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ఆయన సేవలను కొనియాడారు.

■ కొల్లాపూర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, గాయత్రి జూనియర్ కళాశాలలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి విద్యార్థి సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీఆర్‌ఎస్‌వీ జిల్లా నాయకులు శేఖర్, బీఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి దాసు తదితరులు పాల్గొన్నారు.

■ కొండా లక్ష్మణ్ బాపూజీ అడుగుజాడల్లో నడుద్దామని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. పట్టణంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠ్యపుస్తకాలలో కొండా లక్ష్మణ్‌బాపూజీ చరిత్రను చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. కల్వకుర్తి మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, మున్సిపల్, మెప్మా సిబ్బంది హాజరయ్యారు. బీసీ సబ్‌ప్లాన్ సాధన సమితి అధ్యక్షుడు రాజేందర్, ముఖ్య సలహాదారుడు ఆనంద్‌కుమార్, కార్యదర్శి గోపాల్, నాయకులు దుర్గా ప్రసాద్, సదానందం గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, బవాండ్ల వెంకటేష్, ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

■ చారకొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్, తహసీల్దార్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలను వేర్వేరుగా నిర్వహించారు. పద్మశాలి సేవ సంఘం నాయకులు, సీపీఐ నాయకులు శ్రీనివాసులు, సింగిల్ విండో చైర్మన్ గుర్వయ్య గౌడ్, పద్మశాలి సేవా సంఘం మండల అధ్యక్షుడు సత్యం, నాయకులు శిరాందాసు, అశోక్, లక్ష్మయ్య, రాము తదితరులు ఉన్నారు.



కల్వకుర్తిలో నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, నాయకులు

■ అచ్చంపేటలోని పద్మశాలి కమ్యూనిటీ హాలులో కొండా లక్ష్మణ్‌కు నాయకులు నివాళులర్పించారు. కోట కిషోర్, శకుంతల, పర్వతాలు, గీత, హైమావతి, కల్యాణి, నిర్మల, ప్రశాంతి, రాజేశ్వరి, మల్లికార్జున్, రమేష్, శ్రీనివాసులు, వెంకట్, శేఖర్ పాల్గొన్నారు.

■ ఈగలపెంటలోని భూగర్భ విద్యుత్ కేంద్రం సీఈ పరిపాలన భవనం శక్తి సదన్ వద్ద సీఈ రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కేంద్రం ఇంజినీర్లు, ఉద్యోగులు, ఆర్టీజియన్లు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ పెద్దకొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్‌కు తహసీల్దార్ జేకే మోహన్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్ఐ వెకంటేశ్, సిబ్బంది లచ్చన్న, రాముడు, ఖాజ తదితరులు పాల్గొన్నారు.

■ ఊర్కొండలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



కొల్లాపూర్‌లో..



పెద్దకొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయంలో



చారకొండలో..

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ

బల్మూర్: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. పోషణమాసాన్ని పురస్కరించుకొని బల్మూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ముగింపులో ఆయన పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందించే పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు పరిధిలోని లింగాల, ఉప్పునుంతల, బల్మూర్ మండలాలకు చెందిన తొమ్మిది మంది గర్భిణులకు శ్రీమంతాలు చేయడంతో పాటు అంగన్‌వాడీ టీచర్లు తయారు చేసిన పోషకాహార పిండి వంటలను ప్రదర్శించారు. కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమాధికారిని రాజశ్వరి, సీడీపీఓ దమయంతి, సీబీఎం ట్రస్ట్ చైర్మన్ డా.అనురాధ, పోషణ్ అభియాన్ జిల్లా అధికారి జ్ఞానేష్, కోఆర్డినేటర్ పార్వతి, డిప్యూటీ వైద్యాధికారి డా. తారాసింగ్, సూపర్‌వైజర్లు, ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్మలు

వంగూరు: పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్మలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం వంగూరు గేటువద్ద ఉన్న వైపీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన మండల స్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పంచాయతీలు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు విజయం సాధించేందుకు పాటుపడాలని కార్యకర్తలకు సూచించారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు కేవీఎన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పండిత్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి, అల్వాల్ రెడ్డి, క్యామ మల్లయ్య, రాజశేఖర్‌రెడ్డి, యాదగిరి రావు, షేర్‌ఖాన్, హరీష్‌రెడ్డి పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రానీయం

అచ్చంపేట రూరల్: నియోజకవర్గంలో తాగునీటి సమస్య రాకుండ చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నడింపల్లిలో మిషన్ భగీరథఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ తాగునీటి సహాయకుల శిక్షణను ఆయన పరిశీలించారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్‌కు ఆర్థికసాయం



కల్వకుర్తిరూరల్: పట్టణానికి చెందిన ఫొటోగ్రాఫర్ జలాల్ కుటుంబానికి అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ 50 కేజీల బియ్యం, రూ.3వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

కల్వకుర్తి టౌన్: పట్టణానికి చెందిన ఫొటోగ్రాఫర్ జలాల్ వారం రోజుల కిందట మృతిచెందాడు. తోటి ఫొటోగ్రాఫర్ల సంఘం సభ్యులు బాధిత కుటుంబానికి రూ.60 వేలు, 25 కిలోల బియ్యం అందజేశారు. నేతాజీ, వెంకట్, రాఘవులు, రవికుమార్, షరీఫ్, మధు, తదితరులు ఉన్నారు.

పర్యావరణాన్ని రక్షించుకుందాం

అమ్రాబాద్: పర్యావరణాన్ని రక్షించుకుందామని సేవా పక్వాడ జిల్లా కో కన్వీనర్ మండకారి బాలాజీ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అమ్రాబాద్‌లో బీజేపీ నాయకులు, కార్యకర్తలో కలిసి ఆయన మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి, నాగరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడుదాం



అచ్చంపేట: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడుదామని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ జి.చెన్నయ్య అన్నారు. శుక్రవారం అచ్చంపేట ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యాయ జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో–కన్వీనర్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపాస్ రమేష్, రాష్ట్ర మాల మహానాడు కార్యదర్శి మద్దెల దివాకర్, కుంద మల్లికార్జున్, మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కల్ములు అంజనేయులు, స్వామి, కిన్నెర పాండు, శ్రీధర్, వేదవ్యాస్, శేఖర్, అంజి, అరుణ్, కృష్ణ, వెంకటనారాయణ, రవి, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

విజయ డెయిరీ రాష్ట్ర చైర్మన్‌ను కలిసిన రైతులు

కల్వకుర్తి రూరల్: తెలంగాణ విజయ డెయిరీ రాష్ట్ర చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డిని హైదరాబాద్ కార్యాలయంలో కల్వకుర్తి పాల శీతలీకరణ కేంద్రం చైర్మన్ రాచమల్ల శ్రీనివాస్, మార్చాల శ్రీశైలంలు కలిశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. అదేవిధంగా మండలంలోని మార్చాల విజయ పాల డెయిరీ చైర్మన్‌గా ఎంపికైన శ్రీశైలంను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ శాలువాతో సత్కరించారు. మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, సూర్యప్రకాష్ రావు, కష్టారెడ్డి, గోవర్దన్, బాలయ్య, జంగయ్య, లింగం, మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

అర్థమయ్యేవిధంగా బోధించాలి



వెల్దండ: విద్యార్థులకు అర్థమయ్యేవిధంగా బోధించాలని నోడల్ అధికారి రవీందర్, రిసోర్స్ పర్సన్ శోభన్‌బాబులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల్లో జీహెచ్‌ఎం రవీందర్ అధ్యక్షతన నేషనల్ అకాడమీ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 50 పాఠశాలల ఉపాధ్యాయులు శిక్షణకు హాజరయ్యారు. జీహెచ్‌ఎంలు ప్రేమకుమారి, శ్రీనివాసచారి, ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం లక్ష్మణ్, వెంకటరెడ్డి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

కౌమార విద్యపై శిక్షణ

నాగర్‌కర్నూల్‌రూరల్: స్థానిక లిటిల్‌ఫ్లవర్ హైస్కూల్‌లో కౌమారదశలోని విద్యార్థులకు విద్యనందించడంలో ఉపాధ్యాయులు తీసుకోవాల్సిన పాత్రపై శుక్రవారం ఉపాధ్యాయులకు రాష్ట్ర, జిల్లా విద్యాశాఖ, ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్‌రావు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్, రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం



కల్వకుర్తిరూరల్: రైతు సంక్షేమానికి ప్రభుత్వ ప్రాధాన్యం ఇస్తోందని పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సంస్థ కార్యాలయంలో కల్వకుర్తి, ఊర్కొండ మండలాల మహాజన సమితి సమావేశం నిర్వహించారు. అనంతరం రైతులకు రూ.75 పైసల వడ్డీతో గోల్డ్‌లోన్‌ను ప్రారంభించారు. సమావేశంలో చర్చించిన అంశాలను జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్దన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్యాం, డైరెక్టర్లు మల్లారెడ్డి, రామూనాయక్, శ్రీను, శ్రీనివాసరావు, వెంకటయ్య, సీఈఓ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

సామాజిక సేవలు విస్తరిస్తాం

కల్వకుర్తిరూరల్: సామాజిక సేవలు విస్తరిస్తామని వాసవీక్లబ్ క్లబ్ అధ్యక్షుడు చిదిరే శ్రీనివాస్ అన్నారు. కోటి సీడ్‌బాల్స్ తయారీ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. పట్టణంలోని నోవాయిస్ పాఠశాల విద్యార్థుల సహకారంతో 10 వేల సీడ్‌బాల్స్ తయారుచేసినట్లు పేర్కొన్నారు. ఇంటర్‌నేషనల్ వాసవీక్లబ్ అడిషనల్ ట్రెజరర్ హరికృష్ణ, సత్యం, ఆంజనేయులు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి

కొల్లాపూర్ రూరల్: మండలంలోని కుడికిల్ల గ్రామ ఉన్నత పాఠశాల ఆవరణలో భగత్ సింగ్ 117 జయంతి వేడుకలను బీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్వీ జిల్లా నాయకుడు శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఎదుట సీపీఎం జిల్లా నాయకులు ఈశ్వర్ ఆధ్వర్యంలో శుక్రవరాం భగత్‌సింగ్ 117వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రామస్వామి, రాజు, హనుమంతు, పద్మ, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



పెంట్లవెల్లిలో భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

గుర్తింపు పొందిన విత్తనాలనే కొనాలి

తెలకపల్లి: ఐఎస్ఐ గుర్తింపు పొందిన విత్తనాలను మాత్రమే రైతులు కొనుగోలు చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి సబిత సూచించారు. శుక్రవారం మండలంలోని తాళ్లపల్లిలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. రైతులు విత్తనాలను కొనే ముందు జాగ్రత్తలు పాటించాలన్నారు. నకిలీ విత్తనాలు అని తేలితే జిల్లా వినియోగదారుల ఫోరంలో కేసు వేసుకునే అవకాశం ఉంటుందన్నారు. జూనియర్ సివిల్‌జడ్జి మౌనిక మాట్లాడుతూ.. సమాజంలో అక్కాచెల్లెళ్లు, అన్నాదమ్ముళ్ల మధ్య మనస్పర్థలు ఏర్పడి చాలా వరకు క్రిమినల్ కేసులు, భూతగాదాలు వస్తున్నాయన్నారు. ఈ నెల 28న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో భూతగాదాల కేసులు రాజీ అయ్యే కేసులను పరిష్కరించుకోవాలని కక్షిదారులకు సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు అలవేందర్ గౌడ్, మధుసూదన్‌రావు, శ్యాంప్రసాద్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, రాంచందర్, శంకర్, దయానంద్, రమేష్, జగదీశ్, ఎస్ఐ నరేష్, ఫర్జానా, కేశవరెడ్డి, రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సబిత

లక్ష్మీనరసింహుడి సన్నిధిలో న్యాయమూర్తులు

ఉప్పునుంతల: మండలంలోని మామిళ్లపల్లి శ్రీలక్ష్మీ నరసింహస్వామిని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సబిత, జూనియర్ సివిల్‌జడ్జి మౌనిక దర్శించుకున్నారు. ముందుగా ఆలయ కమిటీ చైర్మన్ రాజల్‌రావు, కార్యవర్గ సభ్యులు, అర్చకులు న్యాయమూర్తులకు స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజల అనంతరం బ్రాహ్మణులచే వేద ఆశీర్వచనాలు పొందారు. కార్యక్రమంలో అనంత ఇంద్రసేనారెడ్డి, నర్సింహారావు, మోహన్‌గౌడ్ పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి



బల్మూర్: ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డి.తారాసింగ్ కోరారు. శుక్రవారం ఆయన స్థానిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. అనతవరం, బల్మూర్ గ్రామాల్లో క్షయవ్యాధి శిబిరాలను ఆయన సందర్శించారు. డాక్టర్లు ప్రశాంతి, విజయలక్ష్మి, ఫార్మసిస్ట్ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్డీఓకు వినతి



నాగర్‌కర్నూల్‌రూరల్: నాగర్‌కర్నూల్ జిల్లాకు హైడ్రాను విస్తరింపచేసి చెరువులను రక్షించాలని బీఎంపీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ గడ్డం విజయ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు కల్మూరి శేఖర్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు పంపిణీ



కల్వకుర్తిరూరల్: మండలంలోని తాండ్ర జిల్లా పరిషత్ విద్యార్థులకు యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్స్, స్టడీ మెటీరియల్స్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. ఉపాధ్యాయురాలు రాజ్యలత, తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓగా బాధ్యతలు స్వీకరణ



తెలకపల్లి: మండల నూతన విద్యాధికారిగా చెన్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎంఈఓగా విధులు నిర్వర్తించిన చంద్రుడు వెల్దండ మండలానికి బదిలీ అయ్యారు.

కొల్లాపూర్: మండల విదాధికారిగా ఇమ్మానుయేల్ బాధ్యతలు స్వీకరించారు.

చారకొండ: మండలంలోని జూపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల జీహెచ్‌ఎంగా పని చేస్తున్న ఝాన్సీరాణి మండలంలోని మర్రిపల్లి ఎమ్మార్సీ కార్యాలయంలో మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

నాగర్‌కర్నూల్ క్రైం: విధుల్లో అప్రమత్తంగా ఉండాలని ఏఆర్ ఏఎస్పీ భరత్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆదేశాల మేరకు డ్యూటీ మీట్‌ను నిర్వహించారు. కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ స్థాయి పోలీసు సిబ్బందికి కంప్యూటర్ టెస్టు, క్లూస్ టీం, వివిధ టెస్టులను పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



డాగ్‌స్క్వాడ్‌కు నిర్వహిస్తున్న పోలీసులు

స్వచ్ఛత హీ సేవపై అవగాహన

కోడేరు: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో స్వచ్ఛత హీ సేవపై పంచాయతీ సిబ్బందికి ఎంపీడీఓ శ్రావణ్‌కుమార్ శుక్రవారం అవగాహన కల్పించారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సభ్యులు బి.కృష్ణ, శివకృష్ణలు మాట్లాడుతూ ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి, సురక్ష బీమా పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వీధులు శుభ్రం

లింగాల: మండల కేంద్రంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, రామాలయం, ప్రధాన మార్గంలో శుభ్రం చేశారు. బ్లీచింగ్ పౌడర్‌ను చల్లారు. ఆయా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పాటు రాజునాయక్, లక్ష్మణ్‌నాయక్, రాందాస్, వెంటకయ్య, శ్రీశైలం, వెంకటయ్యగౌడు, ఇందిరమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ శ్రావణ్‌కుమార్

లచ్చిరాంతండాలో

తాడూరు: మండలంలోని లచ్చిరాంతండాలో శుక్రవారం ఇన్‌చార్జ్ ఎంపీడీఓ బ్రహ్మచారి పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. తండాకు చెందిన లక్ష్మన్‌నాయక్ రూ.1260 లకు అరాద్ పాడి పల్లె ప్రకృతి వనంలో ఉన్న సీతాఫలాలను దక్కించుకున్నారు. కార్యదర్శి వీరాచారి, అంగన్‌వాడీ వర్కర్ భాగ్యశ్రీ, మాజీ సర్పంచ్ కుర్మనాయక్, తండావాసులు భరత్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నిర్మూలనపై కళాజాత

అమ్రాబాద్: మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ చౌరస్తాలో ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనపై కళాజాత ద్వారా అవగాహన కల్పించారు. ఎయిడ్స్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. వ్యాధి బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు లింగం, రాజు, కళాజాత బృందం సభ్యులు శ్రీనివాసులు, చెన్నయ్య, ఓంకార్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

